RNI-TELTEL/2017/72695

శుభ తెలంగాణ

29 నవంబర్ 2022

బుధవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :271

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఫిబ్రవరి 1 నుంచి 4 వరకు
# మినీ మేడారం జాతర



మేడారం మినీ జాతర తేదీలను మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర పూజారుల సంఘం ప్రకటించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 4 వరకు మినీ జాతర నిర్వహిస్తున్నట్లు పూజారులు తెలిపారు. ఫిబ్రవరి 1న మండమెలిగే పండగ నిర్వహిస్తామని ప్రకటించారు. 2వ తేదీన సారలమ్మ అమ్మవారి గద్దె..మూడో తేదీన సమ్మక్క గద్దె శుద్ధి చేసి.. సమ్మక్క - సారలమ్మలకు భక్తులు మొక్కులు సమర్పించుకునేందుకు అనుమతిస్తామని చెప్పారు. మినీ మేడారం జాతరలో అమ్మవార్లను గద్దెలపైకి తీసుకరారు. గద్దెల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయనున్నారు. కాగా ప్రతి రెండేళ్లకోసారి మేడారం మహాజాతర జరుగుతుంది.



# ముక్కపై తెలంగాణ మక్కువ

- మాంసం ఉత్పత్తి పెరిగింది
- వినియోగం కూడా పైపైకి
- గొర్రెల పంపిణీ పథకంతో రాష్ట్రం ముందంజ

హైదరాబాద్(శుభ తెలంగాణ): మన రాజధాని హైదరాబాద్ మటన్ బిర్యానీకి మషూర్. ఇక తెలంగాణ ప్రజలకు ముక్క మీద ఉండే మక్కువ గురించి తెలిసిందే. సుమారు 99 శాతం మంది మాంసప్రియులేనని తాజా గణాంకాలు చెప్తున్నాయి. స్వరాష్ట్రం వచ్చాక మాంసం ఉత్పత్తి రెట్టింపు అయ్యింది. తలసరి వినియోగం దాదాపుగా రెట్టింపైంది. డిమాండ్‌కు తగ్గట్టుగా ఉత్పత్తి ఉండేలా చూసేందుకు, ముఖ్యంగా దిగుమతులను పూర్తిగా తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాగల ఐదేండ్లలో మాంసం ఉత్పత్తిని 60% పెంచాలని ప్రణాళికలు వేసింది. మాంసం ఉత్పత్తిలో తెలంగాణ ప్రస్తుతం దేశంలోనే ఐదో స్థానంలో ఉన్నట్టు రిజర్వ్ బ్యాంక్ రాష్ట్ర గణాంకాల హ్యాండ్‌బుక్ వెల్లడించింది. ఇక మరో 60% పెంచితే ఏ స్థానంలో ఉంటుందో ఊహించుకోవచ్చు. రాష్ట్రంలో మొత్తం -మిగతా 2లో

# వైఎస్ షర్మిలకు బెయిల్ మంజూరు

## రేపటి నుంచి పాదయాత్ర కంటిన్యూ



- ప్రగతి భవన్ వెళ్లేందుకు షర్మిల యత్నం
- పంజాగుట్ట పీఎస్ లో కేసు నమోదు
- షర్మిలను కోర్టులో హాజరుపరిచిన పోలీసులు
- వ్యక్తిగత పూచీకత్తుపై బెయిల్
- షర్మిల సహా ఏడుగురికి బెయిల్

-మిగతా 2లో

# మరో 16, 940 పోస్టుల భర్తీ

## త్వరలోనే వరుస నోటిఫికేషన్లు
## అధికారులతో సమీక్షలో సీఎస్



హైదరాబాద్(శుభ తెలంగాణ): రాష్ట్రంలో మరో 16,940 పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు సీఎస్ సోమేష్‌కుమార్ తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వివిధ క్యాటగిరీల్లో 60,929 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని, మరో 16,940 పోస్టుల నియామకానికి త్వరలో ఆదేశాలిచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని పేర్కొన్నారు. మంగళవారం సచివాలయం (బీఆర్కే భవన్)లో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌పై టీఎస్‌పీఎస్సీ చైర్మన్ డాక్టర్ బీ జనార్ధన్‌రెడ్డితో కలిసి పలుశాఖల ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్షించారు. టీఎస్‌పీఎస్సీ, -మిగతా 2లో

## అధికారంలోకి వసే బైంసా పేరును
# మైసాగా మారుస్తాం



హైదరాబాద్(శుభతెలంగాణ): తాము అధికారంలోకి రాగానే బైంసా పేరును మైసాగా మారుస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. బీజేపీ మన్నారు. బైంసాకు భరోసా ఇవ్వడానికే ఈ యాత్ర చేపట్టామని స్పష్టం చేశారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈ రాష్ట్రంలో కాషాయం జెండా రెపరెపలాడాలని బండి సంజయ్ అన్నారు. తాము అధికారంలోకి రాగానే బైంసాలోని బీజేపే కార్యకర్తలపై నమోదైన అక్రమ కేసులు, పీడీ యాక్ట్ లను ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్‌కు మూడిందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఈరోజు బీజేపీని బైంసాకు రాకుండా నిషేధించారని, బైంసా ఏమైనా పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్తాన్ లో ఉందా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. బైంసాకు రావాలంటే వీసా తీసుకుని రావాలా? అని నిలదీశారు. మతవిద్వేషాలు రగిలించే ఎంఐఎం నాయకులు ఎక్కడైనా తిరగొచ్చు...కానీ తమ దేవతలను కించపర్చే మునావర్ ఫారుఖీ లాంటి వాళ్లు ఎక్కడైనా సభలు పెట్టుకోవచ్చట అని కామెంట్ చేశారు. దేశం కోసం, ధర్మం కోసం హిందు ధర్మాన్ని కాపాడే బీజేపీ వాళ్లు మాత్రం సభలు పెట్టుకోవద్దట అని బండి సంజయ్ అన్నారు. ఒక్కసారి ఆలోచించండి. మనం ఏ దేశంలో ఉన్నాం? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేశాన్ని అప్పుల పాలు జేసిందని, అదోగతి పాలు చేసిందని, ఒకవైపు దేశం అభివృద్ధి చెందుతుంటే.. తెలంగాణ మాత్రం అదోగతి పాలైతుందని బండి సంజయ్ ఆరోపించారు. రూ.5 లక్షల కోట్లు ఎక్కడ పెట్టారో కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక్క సంవత్సరం లోపల పది లక్షల ఉద్యోగాలిస్తనన్న నరేంద్ర మోడీ.. ఒక్క రోజులోనే 75వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలిచ్చారని చెప్పారు. కేసీఆర్ మాత్రం ఒక్కరికీ నిరుద్యోగ భృతి -మిగతా 2లో


# ప్రతి బలిదానం కాంగ్రెస్ పార్టీ చేసిన హత్యే



- దీక్షా దివస్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యలపై కవిత కౌంటర్లు
- కాంగ్రెస్ పార్టీ చేసిన జాప్యం వల్లే బలిదానాలు జరిగాయని ఆరోపణ
- రాహుల్ గాంధీ వయనాడ్ లో పోటీ చేయడాన్ని ఎద్దేవా చేసిన ఎమ్మెల్సీ

-మిగతా 2లో


# తెలంగాణలో మూడు ప్రాజెక్టులకు సాంకేతిక సలహా కమిటీ ఆమోదం



హైదరాబాద్(శుభ తెలంగాణ): గత ఏడాది జులైలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్లో కేంద్ర ప్రభుత్వం ఆమోదం లేని ప్రాజెక్టుల జాబితాలో ఉన్న మూడు ప్రాజెక్టులకు మంగళవారం టెక్నికల్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) ఆమోదం తెలిపింది. న్యూఢిల్లీలోని -మిగతా 2లో

# త్వరలో నీరా కేఫ్ ప్రారంభం

## సీఎం కేసీఆర్ చేతులమీదుగా శ్రీకారం
## ఎక్సైజ్‌శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్
## రైతుబీమా మాదిరిగానే గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా
## ప్రణాళికల రూపకల్పనకు అధికారులకు ఆదేశం



హైదరాబాద్(శుభ తెలంగాణ): హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన నీరా కేఫ్‌ను అతి త్వరలోనే సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. మంగళవారం నీరా కేఫ్ ప్రారంభం, -మిగతా 2లో

## సంక్రాంతికి డబుల్
# బెడ్‌రూం ఇండ్లు



- అర్హులు అందరికీ ఇండ్లు మంజూరు
- ఇలా ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణే
- సొంత జాగలో ఇంటికి 3 లక్షలు
- వెయ్యికి పైగా గురుకులాల ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే
- సిరిసిల్లలో మంత్రి కేటీఆర్

హైదరాబాద్(శుభ తెలంగాణ): సంక్రాంతి నాటికి డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేయాలని రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కే తారకరామారావు అధికారులను ఆదేశించారు. అర్హులందరికీ ఇండ్లు అందేలా లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేయాలని సూచించారు. భారతదేశంలో డబుల్‌బెడ్ రూం ఇండ్లను నిర్మించి పేదలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే అని తెలిపారు. సొంత జాగలో ఇల్లు కట్టుకొనేందుకు రూ.3 లక్షలు ఇస్తామన్న ప్రతిపాదనల మేరకు, నియోజకవర్గాలవారీగా శాసనసభ్యులు లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ చేపడుతున్నట్టు మంత్రి వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంగళవారం ఆకస్మికంగా మంత్రి పర్యటించారు. మధ్యాహ్నం సమీకృత కలెక్టరేట్‌కు చేరుకున్న ఆయన.. జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో డబుల్‌బెడ్ రూం ఇండ్లు, మన ఊరు మనబడి కార్యక్రమాల ప్రగతిపై సమీక్షించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంలో అధికారులు చూపిన చొరవను మంత్రి ప్రశంసించారు.

### ఎడ్యుకేషన్ హబ్‌గా రాజన్న సిరిసిల్ల జిల్లా

ఉమ్మడి రాష్ట్రంలో 200 గురుకులాలుంటే తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1000కి పైగా ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి -మిగతా 2లో

# నన్ను బెదిరించింది.. కవితపై చర్యలు తీసుకోండి



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై ఎంపీ ధర్మపురి అర్వింద్ హైకోర్టును ఆశ్రయించారు. తనను చంపుతానని మీడియా సాక్షిగా బెదిరించిన కవితపై చర్యలు తీసుకోవాలని పిటిషన్ దాఖలు చేశారు. తనను బెదిరించడంతో పాటు తన కుటుంబసభ్యులను అవమానించిన ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా -మిగతా 2లో

## తెలంగాణలో జ్యోతిష్యం ప్రకారమే
# ఎన్నికలు జరుగుతయ్



- రాజాసింగ్ పై అనర్హత వేటు వేయాలంటూ సుప్రీంలో ప్రేమ్ సింగ్ పిటిషన్
- రాజాసింగ్ కు ఇంకా ఏడాది పదవీకాలం ఉందని వెల్లడి
- 2018లో టీఆర్ఎస్ ముందస్తు ఎన్నికలకు వెళ్లిందన్న సుప్రీం

-మిగతా 2లో

# అధికారంలోకి వసే బైంసా పేరును మైసాగా మారుస్తాం

-మొదటి పేజి తరువాయి

ఇవ్వలేదని ఆరోపించారు. ముథోల్ లో ఎంత మందికి నిరుద్యోగ భృతి ఇచ్చినవ్, ఎంతమంది రైతులకు రుణమాఫీ చేసినవ్.. ఎందుకు అభివృద్ధి చేయడం లేదని నిలదీశారు. బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు తాము సమస్యలు పరిష్కారం చేయమని నిరసన చేస్తే.. ఈ రోజు వాళ్లపై ర్యాగింగ్ కేసులు పెడ్తామని, వాళ్ల సర్టిఫికెట్లు క్యాన్సిల్ చేస్తామంటున్నాడని బండి సంజయ్ ఆరోపించారు. వాళ్లు అడిగింది గొంతెమ్మ కోరికలేం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నీ చుట్టపోడు కాబట్టే.. ఉద్యమం చేస్తున్న విద్యార్థులపై అక్రమ కేసులు పెడ్తున్నరని ఆరోపించారు. వారిపై కేసులు పెడితే తాము దేనికైనా తెగించి, కోట్లాడతామని స్పష్టం చేశారు. కనీసం ప్రాజెక్టులను మెయింటెన్స్ చేయలేని నిస్సహాయ పరిస్థితిలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నడని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. అందుకే బీజేపీ సంగ్రామ యాత్ర చేపట్టిందన్న ఆయన.. బైంసా ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, మీకు అండగా బీజేపీ ఉంటుందని స్పష్టం చేశారు.

# మరో 16, 940 పోస్టుల భర్తీ

-మొదటి పేజి తరువాయి

మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు, రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ రిక్రూట్‌మెంట్ బోర్డుల ద్వారా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నదని తెలిపారు. భర్తీ ప్రక్రియలో సమయపాలన కచ్చితంగా పాటించడంతోపాటు రిక్రూట్‌మెంట్ త్వరగా పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సర్వీస్‌రూల్స్‌లో చేపట్టాల్సిన మార్పులు పూర్తిచేసి, అవసరమైన అన్ని వివరాలను టీఎస్‌పీఎస్సీకి వెంటనే అందజేస్తే.. వాటి ఆధారంగా వచ్చే నెలలో నోటిఫికేషన్లు జారీచేస్తుందని తెలిపారు. ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ శాంతికుమారి, జీఏడీ కార్యదర్శి శేషాద్రి, పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవిగుప్తా, ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఎస్సీ కులాల సంక్షేమశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నన్ను బెదిరించింది.. కవితపై చర్యలు తీసుకోండి

-మొదటి పేజి తరువాయి

ఆదేశించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. తన ఇంటిపై దాడి చేసిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్ ను జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి బెంచ్ విచారించనుంది. అర్వింద్ తరఫున అడ్వొకేట్ రచన రెడ్డి వాదనలు వినిపించనున్నారు. ఈ నెల 18న టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎంపీ అర్వింద్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను పార్టీ మారుతున్నానంటూ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ చేసిన వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే... నిజామాబాద్ చౌరస్తాలో చెప్పుతో కొడతానంటూ వార్నింగ్ ఇచ్చారు. అర్వింద్ ఎక్కడ పోటీ చేసినా వెంటాడి ఓడిస్తామని హెచ్చరించారు. అర్విందే కాంగ్రెస్ నేతలతో టచ్ లో ఉన్నాడని చెప్పారు. ఓ ఆడబిడ్డపై అర్వింద్ ఇలా మాట్లాడటమేంటని ప్రశ్నించిన కవిత అర్వింద్ ఇంకోసారి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే కొట్టి చంపుతామని హెచ్చరించారు.

# భూగర్భ జల వనరుల శాఖలో 57 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్ : తెలంగాణలో కొలువుల జాతర కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడిన సంగతి తెలిసిందే. ఆయా ఉద్యోగాల భర్తీకి ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగా తెలంగాణ భూగర్భ జలవనరుల శాఖలో 57 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. 32 గెజిటెడ్, 25 నాన్ గెజిటెడ్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఈ ఉద్యోగాల భర్తీకి సంబంధించి డిసెంబర్ 6 నుంచి 27వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనుంది. తదితర వివరాల కోసం https:// www.tspsc.gov.i అనే వెబ్‌సైట్‌ను సంప్రదించొచ్చు.

# వైఎస్ వల్లే వందలాది మంది తెలంగాణ విద్యార్థులు అమరులయ్యారు

- వైఎస్ వల్లే తెలంగాణ రాష్ట్ర ఆలస్యమైందన్న ప్రశాంత్ రెడ్డి
- తెలంగాణ ఇస్తే కాంగ్రెస్ ను వీడతానని సోనియాను వైఎస్ బ్లాక్ మెయిల్ చేశారని ఆరోపణ
- కాంగ్రెస్ పార్టీ వందల మంది బిడ్డల ప్రాణాలను పొట్టనబెట్టుకుందని విమర్శ



వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల అరెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్ లో పలు నాటకీయ పరిణామాలు చోటుచేసుకోగా... తెలంగాణ ఉద్యమానికి దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వల్ల తీరని అన్యాయం జరిగిందని టీఆర్ఎస్ కీలక నేత, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్ రాజశేఖర రెడ్డి వల్లే తెలంగాణ రాష్ట్రం ఆలస్యమైందని కూడా ఆయన అన్నారు. తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా చేస్తే... తాను కాంగ్రెస్ పార్టీని వీడతానని ఏకంగా సోనియా గాంధీనే రాజశేఖరరెడ్డి బ్లాక్ మెయిల్ చేశారని కూడా ఆయన ఆరోపించారు. ఈ కారణంగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు సోనియా ఒప్పుకున్నా... వైఎస్ బ్లాక్ మెయిల్ రాజకీయాలతో వెనక్కు తగ్గారని ఆయన అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి వల్లే తెలంగాణకు చెందిన వందలాది మంది విద్యార్థులు అమరులు అయ్యారని ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. మొత్తంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చెందిన వందల మంది బిడ్డలను పొట్టనబెట్టుకుందని కూడా ఆయన మరింత ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఏర్పాటుపై కాంగ్రెస్ పార్టీ మాట తప్పడంతో నాడు కేంద్ర మంత్రి పదవిని కేసీఆర్ గడ్డిపోచలా వదిలేశారన్నారు. తనతో పాటు ఎమ్మెల్యేలు, రాష్ట్ర మంత్రులతో రాజీనామాలు చేయించిన కేసీఆర్... తిరిగి తెలంగాణ ఉద్యమాన్ని భుజానికి ఎత్తుకున్నారన్నారు.

# సంక్రాంతికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు

-మొదటి పేజి తరువాయి

కేసీఆర్‌దేనని మంత్రి కేటీఆర్ కొనియాడారు. సీఎం ఆశీస్సులతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎడ్యుకేషన్ హబ్‌గా మారిందన్నారు. డిగ్రీ కళాశాలకే పరిమితమైన జిల్లాలో నర్సింగ్, ఇంజినీరింగ్, అంతర్జాతీయ డ్రైవింగ్ కళాశాల, వ్యవసాయ, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. తెలంగాణ సాధించుకున్న వెంటనే దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత మన రాష్ట్రానిదేనని మంత్రి స్పష్టంచేశారు. విద్య, వైద్యం, సాగు, తాగునీరు, విద్యు త్తు, సంక్షేమ రంగాల్లో దేశానికే తలమానికంగా నిలిచిందని చెప్పారు. అన్ని రంగాల్లో చేపట్టిన ఎనిమిదేండ్ల ప్రగతిని ప్రజల ముందు పెడతామని చెప్పారు. సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, టీఎస్‌టీపీసీ చైర్మన్ గూడూరి ప్ర వీణ్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, కలెక్టర్ అ నురాగ్ జయంతి తదితరులు పాల్గొన్నారు.

**మీ స్కూల్ చాలా బాగున్నది**

'మీ స్కూల్ చాలా చక్కగా ఉంది. సౌలత్‌లు బాగున్నాయి' అంటూ మంత్రి కేటీఆర్ ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులకు కితాబు ఇచ్చారు. మంగళవారం వేములవాడ మండలం అగ్రహారంలోని చీర్లవంచ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని మండల పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 'మన ఊరు-మన బడి' కింద చేపట్టిన పనులను పరిశీలించారు. పాఠశాలలో చేపట్టిన పనులను డీఈవో
ధనాలకోట రాధాకిషన్ మంత్రికి వివరించారు. 'మన ఊరు-మన బడి' ద్వారా జడ్పీహెచ్‌ఎస్‌లో రూ.40.91లక్షలు, ఎంపీపీఎస్‌లో రూ.27.27 లక్షలతో పనులు చేపట్టినట్టు తెలిపారు. ఎలక్ట్రిసిటీ, కిచెన్ షెడ్, ప్రహరీ, సంప్, ఫ్యాన్లు, పెయింటింగ్ పనులు చేసినట్టు వివరించారు. ఎంపీపీఎస్‌లో పనులను పరిశీలించిన మంత్రి.. పనులు బాగున్నాయని కితాబునిచ్చారు.

# ప్రతి బలిదానం కాంగ్రెస్ పార్టీ చేసిన హత్యే

**హైదరాబాద్** : తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా సాధించుకునే ఉద్యమంలో భాగంగా సిద్దిపేట కేంద్రంగా టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన దీక్షకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఈ సందర్భంగా ఆ దీక్ష జరిగిన నవంబర్ 29ని టీఆర్ఎస్ శ్రేణులు దీక్షా దివస్ గా పరిగణిస్తున్నారు. ఈ క్రమంలో దీక్షా దివస్ సందర్భంగా మంగళవారం సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ చేసిన ఓ ట్వీట్ పై టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కోసం జరిగిన ప్రతి బలిదానం కాంగ్రెస్ పార్టీ చేసిన హత్యేనని ఆమె ఆరోపించారు. తెలంగాణ ద్రోహులకు కాంగ్రెస్ పార్టీ అడ్డాగా మారిందని కవిత ఆరోపించారు. ఉద్యమంలో విద్యార్థుల బలిదానాలకు కాంగ్రెస్ పార్టీనే కారణమని ఆమె విమర్శించారు. తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఇస్తామని చెప్పిన తర్వాత ఆ దిశగా

రాష్ట్ర ఏర్పాటులో జాప్యం చేసిన కారణంగానే వందలాది మంది విద్యార్థులు ఆత్మ బలిదానం చేశారన్నారు. ప్రజా పోరాటాలను అపహాస్యం చేయడాన్ని అలవాటుగా మార్చుకున్న కాంగ్రెస్ పార్టీని దేశమంతా తిరస్కరిస్తున్నా బుద్ధి రావడం లేదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సొంత నియోజకవర్గం అమేథిలో గెలిచే నమ్మకం లేక రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ వెళ్లారన్న కవిత.. నిజామాబాద్ లో ఎంపీగా ఓడినా... అక్కడే ఎమ్మెల్సీగా పోటీ చే.సి గెలిచానని తెలిపారు.

# వైఎస్ షర్మిలకు బెయిల్ మంజూరు

**హైదరాబాద్ :** వైఎస్సార్ తెలంగాణ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిలకు హైదరాబాదులోని నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. షర్మిల సహా ఏడుగురికి న్యాయస్థానం బెయిల్ ఇచ్చింది. వ్యక్తిగత పూచీకత్తుపై షర్మిలకు బెయిల్ మంజూరు చేసింది. వరంగల్ జిల్లాలో తన వాహనంపై దాడిని నిరసిస్తూ, అదే వాహనంతో షర్మిల లోటస్ పాండ్ నుంచి ప్రగతి భవన్ కు వెళ్లే ప్రయత్నం చేయడం తెలిసిందే. దాంతో ఆమెను పోలీసులు ఎస్ఆర్ నగర్ పీఎస్ కు తరలించారు. అటు, ట్రాఫిక్ కు
అంతరాయం కలిగించారన్న కారణంతో పంజాగుట్ట పీఎస్ లో కేసు నమోదైంది. ఆమెను పోలీసులు నాంపల్లి కోర్టులో హాజరుపర్చగా, తీవ్రస్థాయిలో వాదోపవాదాలు సాగాయి. ఈ నేపథ్యంలో, షర్మిలకు ఊరట కలిగిస్తూ న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది.

**గురువారం నుంచి పాదయాత్ర కంటిన్యూ: షర్మిల**

వైఎస్సార్టీపీకి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే తమపై దాడులు చేస్తూ అక్రమ అరెస్టులు చేస్తున్నారని వైఎస్ షర్మిల ఆరోపించారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని..ఆయన ఇచ్చిన హామీలను ఎండగడుతూ ప్రజల పక్షాన నిలబడం తప్పా అని ప్రశ్నించారు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం తాలిబన్ల దేశమా అని నిలదీశారు.సిటీలో లా అండ్ ఆర్డర్ సృష్టించిందే పోలీసులు అన్నారు. అరెస్ట్ చేసిన తర్వాత కూడా తమ కార్యకర్తలను కొట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. పోలీసులు బూటు కాళ్లతో ఇష్టంవచ్చినట్టు తన్నారని చెప్పారు. తెలంగాణ పోలీసులు..టీఆర్ఎస్ పోలీసులుగా మారిపోయారని ఆరోపించారు. టీఆర్ఎస్ బందిపోట్ల పార్టీగా మారిందని చెప్పారు. కాళేశ్వరంలో 70 వేల కోట్ల అవినీతి జరిగిందని..రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని పేర్కొన్నారు. గురువారం నుంచి తన పాదయాత్ర కంటిన్యూ చేస్తానని చెప్పారు.
శాంతియుతంగా పాదయాత్ర చేస్తుంటే టీఆర్ఎస్ నేతలు అడుగు అడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాత్రను అడ్డుకునేందుకు ఫ్లెక్సీలు తగలబెడుతూ తనపై కావాలనే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. నర్సంపేటలో టీఆర్ఎస్ గూండాలు కావాలనే బస్సును కాల్చివేశారని చెప్పారు. అంతటితో ఆగకుండా బస్సు అద్దాలు, ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేశారన్నారు. ఇనుప రాడ్లతో తమ పార్టీ కార్యకర్తలపై దాడి చేసి ఇష్టమొచ్చినట్టు కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు టీఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులు లేరని...వారిని బయటకు పంపించివేశారని చెప్పారు.

**లోటస్ పాండ్ లో షర్మిలకు ఘన స్వాగతం**

నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో లోటస్ పాండ్ కు వచ్చిన షర్మిలకు ఘన స్వాగతం లభించింది. వైఎస్సార్టీపీ కార్యకర్తలు, అభిమానులు గ్రాండ్ వెల్ కమ్ చెప్పారు. మహిళలు అయితే హారతి ఇచ్చి స్వాగతం పలికారు.

# తెలంగాణలో మూడు ప్రాజెక్టులకు సాంకేతిక సలహా కమిటీ ఆమోదం

-మొదటి పేజి తరువాయి

శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి పంకజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మూడు ప్రాజెక్టులకు ఆమోదం తెలుపుతున్నట్టు ప్రకటించారు. ఆమోదం పొందిన ప్రాజెక్టుల వివరాలు ఇలా ఉన్నాయి.
ముక్తేశ్వర (చిన్న కాళేశ్వరం) ఎత్తిపోతల పథకం (భూపాలపల్లి జిల్లా)
ఛనాక కోరాట బ్యారేజి (ఆదిలాబాద్ జిల్లా)
చౌటుపల్లి హనుమంత రెడ్డి ఎత్తిపోతల పథకం (నిజామాబాద్ జిల్లా)
ఈ ప్రాజెక్టుల ఆమోదానికి సంబందించి అడ్వైజరీ కమిటీ మినిట్స్ త్వరలోనే జారీ చేయనున్నట్టు కేంద్రం ఓ ప్రకటనలో పేర్కొంది. గెజిట్ నోటిఫికేషన్లో ఆమోదం పొందని ప్రాజెక్టుల జాబితాలో ఉన్న ప్రాజెక్టులకు సంబంధించి డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)లను సమర్పించాలని కేంద్ర ప్రభుత్వం సూచించిన విషయం తెలిసిందే. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం 2021 సెప్టెంబర్లో కేంద్ర జల సంఘానికి, గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డుకు డీపీఆర్లను రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. కేంద్ర జలసంఘంలోని వివిధ విభాగాలు ఈ డీపీఆర్లను కూలంకశంగా పరిశీలించి చివరకు ఆమోదం తెలిపాయి.
అనంతరం గోదావరి బోర్డు పరిశీలన కోసం పంపించగా, ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిన 13వ బోర్డు మీటింగులో ఈ ప్రాజెక్టుల గురించి చర్చ జరిగింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ మూడు ప్రాజెక్టులను వ్యతిరేకించినప్పటికీ, బోర్డు తన రిమార్కులతో మళ్లీ కేంద్ర జలసంఘానికి పంపించింది. కేంద్ర జల సంఘం ఆంధ్రప్రదేశ్ లేవనెత్తిన అన్ని అభ్యంతరాలను పున:సమీక్షించి ఈ మూడు ప్రాజెక్టులకు టెక్నో ఎకనమిక్ క్లియరెన్స్ ఇవ్వవచ్చునని సిఫార్సు చేస్తూ అడ్వైజరీ కమిటీకి పంపించింది. మంగళవారం జరిగిన అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఈ మూడు ప్రాజెక్టులపై వివరమైన చర్చ జరిగింది. సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు తెలంగాణా ప్రభుత్వ ప్రతినిధులు సమాధానాలిచ్చారు. ఈ సమాధానాలకు సంతృప్తి చెంది ఈ మూడు ప్రాజెక్టులకు ఆమోదం తెలుపనున్నట్టు కమిటీ ఛైర్మన్ పంకజ్ కుమార్ ప్రకటించారు. త్వరలోనే మినిట్స్ జారీ చేస్తామని అన్నారు.
సమావేశంలో జల శక్తి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, కేంద్ర జల సంఘం ఛైర్మన్ ఆర్కే గుప్త, సభ్యులు చంద్రశేఖర అయ్యర్, రుష్వీందర్ వోరా, కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజనీర్లు, పైథాంకర్, బిపి పాండే, వివిధ విభాగాల డైరెక్టర్లు, ఆర్థిక, వ్యవసాయ, ఇంధన మంత్రిత్వ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ తరపున స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్ కుమార్, ఇంజనీర్-ఇన్-చీఫ్ సి. మురళీధర్, ఎన్. వెంకటేశ్వర్లు (రామగుండం), చీఫ్ ఇంజనీర్లు శ్రీనివాస్ (ఆదిలాబాద్), మధుసూధన్ (నిజామాబాద్ ), సిఎం ఓఎస్డీ శ్రీధర్ రావు దేశ్‌పాండే పాల్గొన్నారు.

# త్వరలో నీరా కేఫ్ ప్రారంభం

-మొదటి పేజి తరువాయి

నీరా ఉత్పత్తి, సేకరణ, మారెటింగ్, నీరా చిల్లింగ్ కేంద్రాల నిర్మాణ పనులు ఇతర అంశాలపై అబారీ శాఖ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి సమీక్షించారు. సర్వేల్, చారుకొండ, మునిపల్లెల్లో నిర్మిస్తున్న నీరాచిల్లింగ్ ప్లాంట్ల నిర్మాణం పూర్తిచేయాలని ఆదేశించారు. గీత కార్మికులు తాటి, ఈత చెట్లపై నుంచి ప్రమాదవశాత్తు పడి శాశ్వత అంగవైకల్యం పొందితే ప్రభుత్వ దవాఖాన నుంచి ముగ్గురు డాక్టర్లకు బదులుగా ఆర్థోపెడిక్ అసిస్టెంట్ సర్జన్ చికిత్స ఇచ్చేలా నిబంధనలు సవరించాలన్నారు. రైతుబీమా మాదిరిగా సాధారణ మరణం సంభవించిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చేలా ప్రణాళికను రూపొందించాలని సూచించారు. సీఎం కేసీఆర్ అదేశాల మేరకు ఏ రాష్ట్రంలో లేని విధంగా నీరా పాలసీని ప్రవేశపెట్టినట్టు మంత్రి తెలిపారు. సుమారు రూ.20 కోట్లతో నిర్మించిన నీరా కేఫ్‌ను సీఎం కేసీఆర్‌చే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గీత కార్మికులకు మోపెడ్ వాహనాల పంపిణీ పై సీఎంతో చర్చిస్తామన్నారు. సమీక్షలో ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారులు అజయ్‌రా వు, డేవిడ్ రవికాంత్, దత్తరాజ్ గౌడ్ తదితరులున్నారు.

# తెలంగాణలో జ్యోతిష్యం ప్రకారమే ఎన్నికలు జరుగుతయ్

-మొదటి పేజి తరువాయి

సుప్రీంకోర్టు ధర్మాసనం కేసీఆర్ సర్కార్ పై కీలకమైన కామెంట్స్ చేసింది. తెలంగాణలో ఎన్నికలు జ్యోతిష్యం ప్రకారమే జరుగుతాయని వ్యాఖ్యానించింది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ను అనర్హుడిగా ప్రకటించేలా నోటీసులు జారీ చేయాలంటూ.. టీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రేంసింగ్ రాథోడ్ తరపు న్యాయవాది సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్ విచారణ సందర్భంగా.. రాజాసింగ్ పై అనేక క్రిమినల్ కేసులున్నందున ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించాలని పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనాన్ని కోరారు . రాజాసింగ్ కు ఇంకా ఏడాది కాలం మాత్రమే పదవి గడువు ఉందని న్యాయవాది పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. తెలంగాణలో ఎన్నికలు జ్యోతిష్యం ప్రకారమే జరుగుతాయని వ్యాఖ్యానించారు. ఈ కేసు విచారించాలంటే అన్ని గ్రహాలు ఒకే వరుసలోకి రావాలని ధర్మాసనం కామెంట్ చేసింది. 2018లో టీఆర్ఎస్ ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు వెళ్లిన విషయాన్ని ఈ సందర్భంగా సుప్రీం గుర్తుచేసింది.

# ముక్కపై తెలంగాణ మక్కువ

-మొదటి పేజి తరువాయి

మాంసం ఉత్పత్తిలో గొర్రెలు (32%), మేకల (8%) వాటా కలిపితే 40 శాతం వరకు ఉంటుంది.
రాష్ట్రంలో మాంసం ఉత్పత్తి గణనీయంగా పెరగడంలో గొర్రెల పంపిణీ పథకం ముఖ్యపాత్ర పోషిస్తున్నది. 2017 జూన్‌లో సీఎం కేసీఆర్ ప్రారంభించిన ఈ ప్రతిష్ఠాత్మక పథకంతో నాలుగేండ్లలో మాంసం ఉత్పత్తిఉ 7.54 లక్షల టన్నుల నుంచి 10.5 లక్షలకు పెరిగింది. స్థానిక డిమాండ్ కారణంగా ప్రస్తుతానికి ఎగుమతి చేసే అవకాశం లేనప్పటికీ, రెండేండ్లలో దిగుమతి మాత్రం 80% తగ్గిందని పశు సంవర్ధకశాఖ డైరెక్టర్ డాక్టర్ రామచందర్ తెలిపారు. ఇదివరకు 500 పైచిలుకు లారీల్లో గొర్రెలు, మేకలు రాష్ట్రానికి దిగుమతి అయ్యేవని, ప్రస్తుతం 90 లారీలే వస్తున్నాయని వివరించారు. గొర్రెల పంపిణీతో కొత్తగా రూ.7,920 కోట్ల సంపద పెరిగిందని చెప్పారు. ఇక మాంసం వినియోగంలోనూ తెలంగాణ అంచెలంచెలుగా వృద్ధి సాధిస్తున్నది. ఈ ఎనిమిదేండ్లలో హిందూ మాంసాహారుల్లో పురుషుల సంఖ్య 44.4 శాతం నుంచి 52.5 శాతానికి, మహిళల సంఖ్య 38.3 శాతం నుంచి 40.7 శాతానికి పెరిగాయి. ఆ మాటకు వస్తే భారతదేశంలోనూ 70 శాతం మంది మాంసాహారులేనని సర్వేలో తేలింది. మాంసం వినియోగంలో రాష్ట్రాల్లో తెలంగాణ 98.70 శాతంతో ఒకటో స్థానంలో ఉంది. 98.55 శాతంతో బెంగాల్ రెండో స్థానంలో, 98.25 శాతంతో ఏపీ మూడో స్థానంలో ఉంది. మూడు రాష్ట్రాల మధ్య తేడా పెద్దగా లేకపోవడం గమనార్హం.


# నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్కేర్
# ప్రొవైడర్స్ గుర్తింపు పొందిన సరితా డెంటల్ క్లినిక్



**(కాప్రా/శుభ తెలంగాణ)**సరితా డెంటల్ క్లినిక్ ఆసుపత్రికి నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్కేర్ ప్రొవైడర్స్ గుర్తింపు రావడం పట్ల సరితా డెంటల్ క్లినిక్ ఆసుపత్రి డైరెక్టర్ ఆకాష్ చక్రవర్తి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కాప్రాలోని సరితా డెంటల్ ఆసుపత్రిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆకాష్ వివరాలు తెలియజేశారు. ప్రజలకు దంతవైద్యంలో ఆధునాతన, నాణ్యమైన చికిత్సలను అందిస్తున్న సరితా డెంటల్ క్లినిక్ కు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్కేర్ ప్రొవైడర్స్ ఎన్ఏబిహెచ్ గుర్తింపు లభించిందని ఆయన తెలిపారు. ఎన్ఏహెచ్ అనేది క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా క్రింద పనిచేస్తున్న అత్యున్నత సంస్థ అని, ఇది ఆరోగ్య సంరక్షణ విభాగంలో పనిచేస్తున్న హస్పిటల్స్ తమ రోగుల ఆరోగ్యం కోసం పాటిస్తున్న ఉత్తమ ప్రమాణాలు, చికిత్సలు, అందిస్తున్న వసతులు, ప్రపంచస్థాయి సదుపాయాలు ఇలా రకరకాల పారామీటర్స్ ను, ప్రమాణాలను నిషితంగా పరిశీలించిన తరువాత మాత్రమే ఆ హాస్పిటల్స్ కు యనబిహెచ్ గుర్తింపును అందిస్తుందన్నారు. అయితే హైదరాబాద్ మహా నగరంలో అతి కొన్ని దంత వైద్యశాలలకు ఈ గుర్తింపు లభించగా, అందులో ఒకటి సరిత డెంటల్ అని ఆనందం వ్యక్తం చేశారు. దాదాపు 30 సంవత్సరాల నుండి అధిక-నాణ్యమైన దంత చికిత్సను అందిస్తూ, సరిత డెంటల్ క్లిక్ సరసమైన, అందుబాటులో, సమర్ధవంతమైన మరియు అధునాతన దంత ఆరోగ్య సంరక్షణ ద్వారా నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ఉందన్నారు. సరితా డెంటల్ డాక్టర్ రవీంధ్ర మార్గదర్శనంలో, మానేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆకాష్ చక్రవర్తి ఆధ్వర్యంలో సరికొత్త మరియు అత్యంత అధునాతన చికిత్సను అందించే క్రమంలో నిరంతరం అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆకాష్ చక్రవర్తి మాట్లాడుతూ దంత వైద్యంలో మేము పాటిస్తున్న పద్ధతులు, అందిస్తున్న సౌకర్యాలు, ప్రపంచ స్థాయి అధునాతన చికిత్సలు తదితరుల వలన ఇప్పటికే ప్రజల గుర్తింపును పొందిన మేము ఎన్ఎబిహెచ్ సర్టిఫికేషన్ మాకు రావటం మేము అందిస్తున్న సేవలకు మరోసారి గౌరవప్రదమైన గుర్తింపు లభించిందని తెలిపారు. ఎన్ఎబిహెచ్ అక్రిడిటేషన్ మరియు డెంటల్ హెల్త్ సర్వీసెస్ ప్రొవైడర్స్ (డిహెచ్ఎస్పి) నిర్దేశించిన అత్యున్నత ప్రమాణాలకు సరిత డెంటల్ క్లినిక్ కట్టుబడి ఉన్నట్లుగా ఈ గుర్తింపు ద్వారా నిరూపించబడిందని భవిష్యత్తులో కూడా మేము వీటిని మించిన ఉన్నత ప్రమాణాలను పాటిస్తామని డా. ఆకాశ్ చక్రవర్తి అన్నారు. సరిత డెంటల్ క్లినిక్ ప్రస్తుతం సైనిక్పురి, మల్కాజ్ గిరి మరియు కూకట్పల్లిలో మూడు క్లినిక్ లను నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డా. రవీందర్ చైర్మన్, డా. దీపిక, మేనేజింగ్ డైరెక్టర్, డా. ఆకాష్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి శామీర్ పేట్ మండల ప్రింట్ మీడియా
# నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక....
# అధ్యక్షులుగా జి.రమేష్ ఏకగ్రీవం

**(శామీర్ పేట/శుభ తెలంగాణ)** మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని మొగుళ్ళ వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాలులో మంగళవారం గౌరవ అధ్యక్షుడు వి.భూపేందర్ (ది క్రైం న్యూస్) అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి శామీర్‌పేట మండల ప్రింటు మీడియా అధ్యక్షులుగా జి.రమేష్ (సూర్య), ఉపాధ్యక్షులుగా బి.ప్రభాకర్ (సిటీ టైమ్స్), ఎం.చిన్న(ప్రజాదర్బార్), ప్రధాన కార్యదర్శిగా ఎస్.కిరణ్ (వెలుగు), సంయుక్త కార్యదర్శిగా ఐ.సత్యనారాయణ (నేత్రం),
కోశాధికారిగా బి.రవీందర్ గౌడ్ (ప్రజాజ్యోతి),
సలహాదారులుగా ఎం. శేఖర్ (తెలంగాణ ఎక్స్‌ప్రెస్), టి.సూర్య (దిశ), సభ్యులుగా శ్రవణ్ కుమార్ (హిందూస్తాన్ కలం), పి. శ్రీనివాస్ (తెలుగుప్రభ), వి.ప్రభాకర్ (తెలంగాణ చేతనం), కె.పరుశురామ్(వాస్తవం)లు ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జి. రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను అంతకర్ణ శుద్ధితో నిర్వహిస్తానని అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి నూతన ఒరవడికి శ్రీకారంచుడతామన్నారు.

# చిన్న నాటి జ్ఞాపకాలను స్మరించుకున్న పూర్వ విద్యార్థులు



నెక్కొండ మండల కేంద్రానికి చెందిన గుండ్రపల్లి ప్రాథమిక పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన నిర్వహించి తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకొని ఆత్మీయులంతా ఆనందోత్సవాలలో మునిగిపోయారు . అనంతరం తమ చిన్ననాటి ఆత్మీయులు కీర్తిశేషులు ఆకుల. సంపత్, గోపగాని వెంకటయ్య వారి మధ్య లేని లోటు బాధాకరమని ఆత్మీయులంతా వారిని ఒకమారు స్మరించుకొని మౌన ఘటించారు. వారి జ్ఞాపకార్థం కోసం ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుకున్న పాఠశాల ఆవరణలో వారి బాల్య మిత్రుడు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ. సమ్మయ్య దుగ్యాల అశోక్ సమక్షంలో వేప మొక్క నాటడం జరిగింది. అనంతరం దుగ్యాల అశోక్ మాట్లాడుతూ.. మా బాల్యమిత్రుడు సమ్మయ్య భావితరాలకు ఉపయోగపడే మానవ మనుగడకు చెట్లే మూలాధారమని మండల పరిధిలోని మొక్కలు నాటి పెంచడం సామాజిక సేవ చేయడం అధికారులతో మన్ననలు పొందడం మహా అద్భుతం. మండలమే కాకుండా జిల్లా స్థాయిలో విరివిగా మొక్కలు నాటి ప్రకృతిని పెంచలని వారు తెలిపారు. మిత్రులంత సమ్మయ్య ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు గోపగాని. సాంబయ్య, బొమ్మనపల్లి. శ్రీనివాస్ చారి, సారగాని. దామోదర్, నాలం. వెంకటేశ్వర్లు, లాక. నరసయ్య, ఆకుల. సాంబయ్య, గొడిశాల. రమేష్, బొమ్మనపల్లి. జయప్రకాష్ , పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ ను సందర్శించిన ఎర్ర కృష్ణ జాంభవ్..

**(దేవరకొండ/శుభ తెలంగాణ)** దేవరకొండ పట్టణంలో స్థానికంగా ఉన్న బీసీ హాస్టల్ ను బిఎస్పీ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర కృష్ణ జాంభవ్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల సమస్యలు గురించి ఆరా తీయడం జరిగింది. అనంతరం విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి బహుజన్ సమాజ్ పార్టీ గురించి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురించి అదే విధంగా మహనీయుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి నాయకులు గోలి శ్రీధర్ కూర శ్రీకాంత్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# విద్య కాషాయకరణను విదేశీ యూనివర్సిటీలను వ్యతిరేకిద్దాం.
## పిడిఎస్యు డిమాండ్




మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్య కాషాయకరణను విదేశీ యూనివర్సిటీలను వ్యతిరేకంగా ఉద్యమిద్దమని ప్రగతిశీల ప్రజాసానిక విద్యార్థి సంఘం పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ ఇచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో కోదండరాం ఫంక్షన్ హాల్లో జరిగిన పిడిఎస్యు జిల్లా మహాసభ పిడిఎస్యు జిల్లా కన్వీనర్ బానోతు దేవేందర్ తొట్టి హరీష్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా ముఖ్యఅతిథిగా కిరణ్ పాల్గొని ప్రసంగిస్తూ నేడు దేశంలో మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కనుసైగలలో విద్యారంగాన్ని కాషాయకరణ చేసి జ్యోతిష్యం ఒక శాస్త్రంగా ప్రవేశపెడుతుందని విదేశీ యూనివర్సిటీలను ప్రోత్సహిస్తుందని వాటికి వ్యతిరేకంగా విద్యార్థులంతా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పిడిఎస్యు జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా తొట్టి హరీష్, ఉపాధ్యక్షులుగా ధరావత్ రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా భానోత్ దేవేందర్, సహాయ కార్యదర్శిగా చిర్రా సాయి, కోశాధికారిగా కొత్త సికేస్, తోపాటు కార్యవర్గ సభ్యులుగా లోకేష్, సతీష్, ప్రవీణ్, నవీన్, బిక్షపతి, చరణ్, సాయి తేజ, యశ్వంతులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల్, దిలీప్, మణికంఠ, బన్నీ, రాకేష్, లోకేష్, శ్యామలత, స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తులకు రక్షణ కల్పించాలి

- మాల బ్యాగారి కాటికాపరి సంఘం జాతీయ అధ్యక్షులు - ఎత్తేపు కేశవులు





**కుత్బుల్లాపూర్ :** షాపూర్ నగర్ లో గత కొన్ని రోజులుగా వారి హక్కుల కోసం నాయిబ్రాహ్మణ సంఘం వాళ్ళు నిరాహార దీక్ష చేపడుతున్న సందర్భంగా మంగళవారం నాడు మాల బ్యాగారి కాటికాపారుల స్మశాన వాటికల సంఘం నగర అధ్యక్షులు కత్తుల దుర్గయ్య ఆధ్వర్యంలో మద్దతు తెలుపుతూ కులవృత్తులను కాపాడుకోవాలని , ప్రభుత్వం తరపున రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్లోబలైజేషన్ (ప్రపంచీకరణ) పుణ్యమా అని కులవృత్తులను కూడా ప్రయివేటుపరం చేస్తున్నారు , దానివల్ల యుగాలనుండి , తరతరాలుగా వంశపారంపర్యంగా చేస్తున్న వృత్తులను వదులుకొని నేడు బానిసలుగా బతుకవలసి వస్తుంది అని ఎద్దేవా చేసారు. ఇప్పటికే ఎన్నో కులవృత్తులు మరుగున పడి జీవనోపాధికిసం పట్టణాల బాట పట్టి కూలైనాలి , చేతిలో వృత్తి వున్నా మనుగడలేక ఉన్నోళ్ల ఉద్యోగాలు రాక కనీస గౌరవం దొరకక సెక్యూరిటీ గార్డులుగా కూడా డ్యూటీలు చేస్తూ జీవనం సాగిస్తున్న ఎంతోమంది నైపుణ్యం గలవారున్నారు కానీ ప్రభుత్వం ఓట్లముందు ఎన్నో హామీలు ఇచ్చినా గెలిచినాక మరచిపోతున్నారని విమర్శించారు. ప్రతి కులానికి పూర్తిమద్దతు ఇస్తూ కులవృత్తులను ప్రోత్సవాహకాలు అందిస్తూ కులవృత్తులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని , ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలబ్యాగరి కాట్టి కాపరుల సంఘం నాయకులు , నగర ఉపాధ్యక్షులు పి.వెంకటస్వామి, బి.రాజు, పి.రవి, బి శ్రీనివాస్, సురేందర్, నగర మహిళా విభాగం అధ్యక్షురాలు లింగమ్మ, బాలకృష్ణ, రాజన్న, స్వామి, వై.మల్లేష్, సిపిఐ గుబురుగుట్ట శాఖ కార్యదర్శి బి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రూపల తండాలో విద్యుత్ షాక్ తో భారీ నష్టం ..



మహబూబాబాద్ జిల్లా సిరోలు మండలం రూపల తండా లో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇంట్లో నిలువ ఉంచిన పత్తి మరియు ఇంట్లోని వస్తువులు దగ్ధం కావడం జరిగింది. రూపుల తండా గ్రామానికి చెందిన ఇస్లావత్ దశరద్, రోజు లాగానే మంగళవారం తన మిరప తోటలో పని చేసేందుకు వెళ్లాడు . తన ఇంట్లో కరెంటు వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి తన ఇంట్ల నిల్వ ఉంచిన 10 క్వింటాల పత్తి ,తను భూమి అమ్మగా దాచుకున్న డబ్బులు 4,50,000 రూపాయలు ఇంట్లోని వస్తువులు టీవీ, ఫ్రిజ్, పూర్తిగా దగ్ధం కావడంతో రైతు బోరున విలపించాడు. తను ఆరు లక్షల రూపాయల వరకు నష్టపోయానని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. విషయం తెలగానే ఎంపీటీసీ భోజ్య నాయక్, తహసీల్దార్ విజయ్ కుమార్, ఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని ఓదార్చి ఉన్నతాధికారులకు నివేదిక పంపించి ఆదుకుంటామన్నారు

## రూరల్ స్కిల్స్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లీ లో కౌశల్ మేళా నిర్వహించడం జరిగింది..

ఈ మేళా ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, ఉద్యోగ నైపుణ్యాల కోర్సెస్ నేర్పించడం జరుగుతుంది...

**ఉచిత కంప్యూటర్ కోర్సులు**
Ms office,
PGDCA, DCA, C++,
Java

లాంటివి మరియు బ్రిడ్జి కోర్సెస్ నేర్పించి మారుతున్న కాలానికి పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు సాధించేలా ఫౌండేషన్ కృషి చేస్తుంది అని ఆసక్తి ఉన్న నిరుద్యోగులు ఫౌండేషన్ కి సంప్రదిస్తే పేద విద్యార్థులకు ఉన్నత స్థాయి కి చేరుకోడానికి కృషి చేస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వహకులు రామావత్ వెంకట్, సభ్యులు పాత్లావత్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## బస్సుల కోసం డిపో మేనేజర్ ను కలసిన:- మెట్టు హరి

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని బొడ్డుగూడెం గ్రామ విద్యార్థుల మరియు గ్రామస్తుల సమస్యల కొరకు యాదగిరిగుట్ట డిపో మేనజర్ ను కలిసినట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మెట్టు హరి మంగళవారం తెలిపారు. సోమవారం విద్యార్థులు బస్సుల కోసం ధర్నా చేయగా హరి స్పందించారు. సమస్యపై డిపో మేనజర్ స్పందించి సరైన సమయానికి బస్ లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.
ఒక వారంలో సమస్యని పరిష్కరింస్తారని తెలిపారు.



# మద్యం సిండికేట్ వ్యాపారులు ఆటోలో బెల్ట్ షాపులోకి మద్యం సప్లై



మహబూబాబాద్ జిల్లా : మండలంలోని మైదానం, ఏజెన్సీ అన్ని గ్రామ పంచాయతీలలో మద్యం సిండికేట్ వ్యాపారులు ఆటోలలో వైన్స్ మద్యం బాక్సులు తీసుకువచ్చి బెల్ట్ షాపులలో ప్రతి కోటరుపై ఎమ్మార్పీ రేటు కంటే 50 రూపాయలు అదనంగా అమ్ముతున్నారు. మద్యంకి బానిసలైన అన్ని వర్గాల ప్రజలపై అధిక భారం పడుతుందని దానివలన ఆదివాసి గిరిజనులపై ఆర్థిక భారం పడి నష్టపోతున్నారు. ఏజెన్సీలో ఇంత భారీ ఎత్తున దోపిడి జరుగుతుంటే పాలకులు ప్రజాప్రతినిధులు పోలీస్ శాఖ ఎక్స్చేంజ్ శాఖ సంబంధిత ప్రభుత్వాధికారులుఅంతా ఈ దొంగల దోపిడిని చోద్యం చూస్తున్నారు. కనీసం పంచాయితీల వారిగా పంచాయతీ సర్పంచులు స్పందించాలని ప్రజలపై జరుగుతున్న (వైన్) బెల్ట్ షాప్ కాంట్రాక్టర్ల ఈ అక్రమ దందాను వెంటనే అరికట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి ఎం. మురళీకృష్ణ, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు పూణే. పద్మ, ఏ. కోటమ్మ, ఏఐకేఎంఎస్ మండల నాయకులు బి. నరసింహ, ఎం. నాగేశ్వరరావు అన్నారు....

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఎన్నిక.





అడ్డగూడూర్ మండలం మోత్కూర్ సుమంగళి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ద్వితీయ మహాసభకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగయ్య, మాజీ ఎమ్మెల్సీ చేరుకుపల్లి సీతారాములు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారి సమక్షంలో జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి, ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ వారితోపాటు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యునిగా అడ్డగూడూరు మండలం గట్టు సింగారం గ్రామానికి చెందిన వల్లంబట్ల శ్రీనివాసరావును ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా వల్లంబట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యునిగా నన్ను ఎన్నుకోవడానికి సహకరించిన జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నాకు ఇచ్చిన పదవిని తూచా తప్పకుండా సంఘం అభివృద్ధికి తోడ్పడుతూ ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో అడ్డగూడూరు మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎర్ర భూపాల్ రెడ్డి, కందుల ఐలమల్లు, జిల్లా స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు ఆకస్మికతనికి

- మధ్యాహ్నభోజన పథకం అమలు తీరును పరిశీలించారు
- ఎంపీపీ బుర్ర రేఖా మహేందర్ గౌడ్





ఎల్బీనగర్ :అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిషత్ అధ్యక్షురాలు బుర్ర రేఖా మహేందర్ గౌడ్ మంగళవారం రోజున అబ్దుల్లాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు సందర్శించారు. మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నభోజన పథకం అమలు తీరును పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలను కూడా సందర్శించారు. ప్రభుత్వం ఇచ్చే పోషకాహారాన్ని గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు తప్పని సరిగా అందించాలని అన్నారు. ఆమెతో పాటు వైస్ యంపిపీ కొలను శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్, యంపిడిఓ మమతా బాయి, యంఇఓ హీర్య నాయక్,ఎఇ ఆర్ పిఆర్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తుల్జాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏ బి ఎస్ ఎఫ్ 18 వ ఆవిర్భావ సభ



కాకతీయ యూనివర్సిటీ ఎస్ డి ఎల్ సి ఈ గ్రౌండ్స్ లో ఘనంగా ఏ బి ఎస్ ఎఫ్ 18వ ఆవిర్భావ సభ జరిగింది. ముందుగా కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం నుండి 2000 మందితో ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని ఏ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్ జెండా ఊపి ప్రారంభించారు. పరిపాలన భవనం నుండి ఎస్ డి ఎల్ సి ఈ గ్రౌండ్ వరకు ర్యాలీగా వచ్చి తర్వాత ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ప్రభుత్వ చీఫ్ విప్ , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, బండి బుచ్చన్న ఏబిఎస్ఎఫ్ స్థాపనలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా నేను ఏ బి ఎస్ ఎఫ్ అన్ని కార్యక్రమాలకు ముందు ఉంటానన్నారు. జిల్లాల వారీగా విద్యార్థుల సమస్యలు గుర్తించి పోరాడాలని విద్యార్థి నాయకులకు సలహాలిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి స్థానిక ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ తను ఒక ముఖ్య అతిథిగా రాలేదు , ఏ బి ఎస్ ఎఫ్ సమస్యలు తెలిసిన వారిగా వచ్చానన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన మరొక ముఖ్యఅతిథి కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తాటికొండ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువులో బాగా రాణించి , సమాజానికి అహర్నిశలు తోడ్పడాలన్నారు. ఈ సందర్భంగా తాటికొండ రమేష్ గారు మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులకు ఉపాధ్యాయులు సమాజం గురించి బోధించాలన్నారు. ఏ బి ఎస్ ఎఫ్ గౌరవ అధ్యక్షులు బండి మొగిలి గారు మాట్లాడుతూ ఏ బి ఎస్ ఎఫ్ స్థాపనలో ఎదుర్కొన్న ఇబ్బందులను పోరాడినటువంటి పోరాట ప్రతిమను గుర్తు చేశారు. మధ్యలో పాట పాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఏ బి ఎస్ ఎఫ్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం ఏబీఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు బండి బిక్షపతి చేసినటువంటి పోరాటాల గూర్చి గుర్తు చేశారు. తాను అన్నం తినకుండా పేద విద్యార్థుల కోసం చేసినటువంటి పోరాటమే ఈరోజు విద్యార్థులు ఎస్ఎం హెచ్ హాస్టల్ లో చదువుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ ఆవిర్భావ సభ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, స్థానిక కార్పొరేటర్ సోదా కిరణ్, కేయూ జాక్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద వీరస్వామి, కేయూ జాబ్ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి యాదవ్,కన్నం సునీల్,ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వేదాంత్ మౌర్య, యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి , జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్, ఐద్వా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు జయశ్రీ, బిఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరించిన చీఫ్ విప్ దాస్యం




డిసెంబర్ ఒకటవ తారీకు మలిదశ తెలంగాణ ఉద్యమ పోరుడు తొలి అమరుడు కీర్తిశేషులు పోలీస్ కిష్టయ్య ముదిరాజు గారి 13వ సంస్మరణ దినం వాల్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగినది ఇట్టి కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ మరియు కూడా చైర్మన్ సుందర్ రాజు పోస్టర్ ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమం తెలంగాణ ముదిరాజ్ మహాసభ అర్బన్ అధ్యక్షులు బయ్య స్వామి ప్రధాన కార్యదర్శి పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ ముదిరాజ్ కేశవైన శ్రవణ్ ఉడుతల సారంగపాణి చుంచు కృష్ణ దువ్వా కనకరాజ్ పులి విక్రమ్ మట్టపల్లి రామ్ రాజ్ కొరబోయిన రవి పులి రాజు చింతాకుల ప్రభాకర్ నరేష్ గోకుల సతీష్ రమేష్ మధుసూదన్ ముదిరాజ్ బంధువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొంపల్లి, దుండిగల్ నాయకులతో నూతన ఓటరు నమోదు కార్యక్రమంపై ఎమ్మెల్యే సమావేశం...



(కుత్బుల్లాపూర్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నూతన ఓటర్ నమోదు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు ప్రతీ బస్తీ, కాలనీల్లో ప్రజలకు తెలపాలన్నారు. ఓటరు జాబితాలో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులలో ఏమైనా సందేహాలుంటే బి.ఎల్.ఓ, బి.ఎల్.ఏలతో సమన్వయం చేసుకుని నివృత్తి చేసేలా పని చేయాలన్నారు. సోషల్ మీడియా ద్వారా ఓటు హక్కు నమోదుపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఓటరు జాబితాలో గతంలో ఉన్న ఓట్లు ఉన్నాయో లేవో చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్లు పద్మారావు, గంగయ్య నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ యాదవ్, కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఆనంద్, రైతు బంధు అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, దుండిగల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ రెడ్డి, కొంపల్లి అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షతన సమావేశం

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి & ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం...



జనగామ జిల్లా కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లి, మరియు రామన్నగూడెం తెరాస గ్రామా పార్టీ అధ్యక్షుడు కటారి కృష్ణమూర్తి,మేకల రమేష్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామపార్టీ ఇంచార్జి దికొండ రమేష్,కటారి కృష్ణమూర్తి అధ్వర్యంలో 150 మంది ఒటర్ల కు ముగ్గురు ఇంచార్జిలు వేయడం జరిగింది... మరియు లక్ష్మక్కపల్లి గ్రామనికి దికొండ రమేష్ గారు 3వ సారి ఇంచార్జ్ రామన్నగూడెం రామన్నగూడెం నూతన ఇంచార్జి కటారి కృష్ణమూర్తి వాచ్చిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి వారిని శాలువా తో సన్మానించడం జరిగింది... ఈ కార్యక్రమంలో... జిల్లా రైతుబంధు సభ్యులు భారత్ శ్రీనివాస్,ఇరు గ్రామాల సర్పంచ్ పుస్కూరి శోభారాణి సంపత్ రావు గారు, జిట్టబోయిన లింగయ్య ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కైరోజు సత్యనారాయణ, 2 గ్రామాల వార్డు మెబర్స్ జిట్టబోయిన ఉప్పలయ్య, మండల సోషల్ మీడియా అధ్యక్షులు పన్మటింటి అశోక్, ఉప సర్పంచ్ యాట వెంకన్న , పార్టీ సీనియర్ నాయకులు కే బాబు నాయక్ మండల రైతు నాయకులు పి యాదగిరి గ్రామ యూత్ నాయకులు ఏ ఉపేందర్ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు బాకీ హరీష్ మరియు పార్టీ నాయకులు ఏ కొమురయ్య కే సోమ్లా టి యాదగిరి బి ఎల్లయ్య ఎస్ అశోక్ కు బి అంజయ్య ఎస్ కొమురయ్య టీ సైదులు టి పరశురాములు బి ఎల్లయ్య మేక వెంకన్న,అన్నం వెంకటేశ్వర్లు, కట్కమొజు అంజనికుమార్, వాంకుడొత్ విజయ్, వర్రె పర్శరాములు, దుస్స యాదగిరి, మహ్మద్ రహెమన్, నమాల యకన్న, యాట సోమన్న, పన్మటింటి సోమయ్య, ఎల్లబొయిన గట్టయ్య, నామాల వెంకయ్య, సుస్స సోమయ్య, అకారపు ప్రవీణ్, వడ్డేపల్లి ప్రభుదాస్, వాంకుడోతు షేవ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం.



కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని, అయ్యప్ప స్వామి ఆలయంలో, సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం వైభవంగా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో, ఆలయ పూజారి ఆలయ కమిటీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బేతి సుభాష్ రెడ్డి యాదవ్ బిడ్డ అంటే అంత చులకన

- దేశబోయిన శ్రీనివాస్ యాదవ్..

డోర్నకల్.. హైదరాబాద్ చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పై ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి.. చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్ర స్థాయిలో ఖండించిన తెలంగాణ యాదవ మహాసభ డోర్నకల్ మండలం అధ్యక్షుడు దేశబోయిన శ్రీనివాస్ యాదవ్ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గోల్కొండ కోటను వెల్లిన కులస్తులవని అలాంటి చరిత్ర కలిగిన యాదవ్ బిడ్డను గొల్ల అంటూ కులం పేరుతో దూషించడం స్త్రీ అని చూడకుండా ఒకే అధికార పార్టీ చెందిన మహిళ అడపరుచు అని చూడకుండా కులం పేరుతో దూషించడం ఎంతవరకు కరెక్ట్.. వెంటనే హైదరాబాద్ నడ్డి బొడ్డున బహిరంగంగా బొంతు శ్రీదేవి యాదవ్ నాయకురాలికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేకుండా యాదవులు మొత్తం ఒకే తాటి మీదికి వచ్చి యాదవ్ బిడ్డ తరుపున మరో తెలంగాణ ఉద్యమం భేతి సుభాష్ రెడ్డికి చూపిస్తామని ఈ విశ్వాన్ని ఏలిన శ్రీకృష్ణుని కులంలో మేము జన్మించామని అంత పెద్ద చరిత్ర ఉన్న యాదవులను అయిన పేర్కొన్నారు.. ఈకార్యక్రమంలో డోర్నకల్ యాదవ్ నాయకులు పాల్గొన్నారు..

# రెడ్యానాయక్ కు పరామర్శించిన ఎలుకచెట్ల తండా టిఆర్ఎస్ శ్రేణులు..



ఇటీవల మోకాలి ఆపరేషన్ చేయించుకున్న డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ హైదరాబాద్ లో తన స్వగృహంలో కలిసి పరామర్శించిన ఎలుకచెట్ల తండా టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అమ్రి రెఖ్యానాయక్, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ రమేష్ నాయక్, వార్డ్ నెంబర్ ,భాస్కర్, వీరన్న, శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్చార్జ్ భుక్య మల్సూర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com